సూర్యోదయ వార్త

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 32 | బుధవారం 28.10. 2026 | పేజీలు :4 | వెల: 2

ఈసీ అఫిడవిట్ మోసపూరితం

- ఆ సంస్థకే నష్టం చేకూర్చేలా ఉంది
- ఈసీ అఫిడవిట్ దాఖలు చేయడంపై కాంగ్రెస్ విరమ్మలు



హైదరాబాద్ సూర్యోదయ వార్త

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై సుప్రీంకోర్టులో ఎన్నికల సంఘం దాఖలు చేసిన అఫిడవిట్‌ను కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబట్టింది. ఆ వివరణలో వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం కనిపిస్తోందని తెలిపింది. ఇది ఎన్నికల సంఘం విశ్వసనీయతకే నష్టం కలిగిస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు.ఆ అఫిడవిట్ మోసపూరితంగా ఉందని, పరస్పర విరుద్ధమైన వాదనలతో కూడుకున్నదని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మరోవైపు నవంబర్ 1న

ఎల్‌నినో, కరువు పరిస్థితులపై నేడు అఖిలపక్ష భేటీ

- భట్టి విక్రమార్క అధ్యక్షతన సమావేశం..
- కరువు నివారణ చర్యలపై చర్చ



హైదరాబాద్ సూర్యోదయ వార్త

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం లోటు, కరువు పరిస్థితులపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మధ్యాహ్నం 2.30 గంటలకు హైదరాబాద్‌లోని - మిగతా 4 లో..

ప్రతి భూ యజమానికి 'భూదార్' ప్రత్యేక గుర్తింపు సంఖ్య



రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం, భూ హక్కుల పరిరక్షణ, పారదర్శక భూ రికార్డుల నిర్వహణ లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామన్నారు మంత్రులు . ప్రతి భూ యజమానికి ఆధార్ తరహాలో 'భూదార్' పేరుతో ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయించే విధానాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఉపగ్రహ చిత్రాలతో కూడిన భూ పటాలను పట్టాదారు పాస్ పుస్తకాల్లో పొందుపరచనున్నట్లు మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామిలు పేర్కొన్నారు.

ప్రతి పేదవాడి భూ హక్కులకు రక్షణ కల్పిస్తాం

ప్రజా ప్రభుత్వం పేదలు, నిరుపేదలు, భూములు కలిగిన రైతులు సహా అన్ని వర్గాల ప్రజల హక్కులకు రక్షణ కల్పించేలా అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. భూ సమస్యల పరిష్కారంలో పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ, అర్హులైన వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. భవిష్యత్తులోనూ ప్రజల పక్షాన నిలిచి, వారి హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటాం.

- మంత్రి పొంగులేటి

హైదరాబాద్ సూర్యోదయ వార్త

ఉపగ్రహ చిత్రాలతో కూడిన భూ పటాలు పట్టాదారు పాస్ పుస్తకాల్లో పొందుపరుస్తాం

- ప్రతి జిల్లాలో తొలి విడతగా 70 రెవెన్యూ గ్రామాల్లో భూ సర్వే
- రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపును 15 రోజుల్లో పూర్తి చేయాలి
- ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం.. రైతులు సహకరించాలి
- ప్రజాపాలన - ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర్ రాజనర్సింహా, వివేక్ వెంకటస్వామి వెల్లడి

మంగళవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, గృహ నిర్మాణ శాఖల అధికారులతో మంత్రులు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర్ రాజనర్సింహ ప్రభుత్వ ప్రాధాన్యతలు, భూ సర్వే, రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు, ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే నీటి సమస్యలు తదితర అంశాలపై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా భూ సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గతంలో అమల్లో ఉన్న ధరణి విధానంలో ఎదురైన సమస్యలకు పరిష్కారం చూపుతూ, భూ పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నాయకత్వంలో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామన్నారు. తొలి విడతలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాల్లో భూ సర్వే నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు సర్వేను పూర్తి చేసి, భూముల హద్దులు, విస్తీర్ణం, రికార్డులకు సంబంధించి స్పష్టత తీసుకురావాలని అధికారులకు సూచించామని తెలిపారు.

నవంబర్ 5న కరీంనగర్‌లో మహా ర్యాలీ



- దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా నిర్వహిస్తాం
- 'సర్'పై విపక్షాల విష ప్రచారాన్ని తిప్పికొడదాం
- అన్ని వర్గాలను భాగస్వాములను చేయాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు

పోలీస్ క్రికెట్‌కు హైదరాబాద్ ఆతిథ్యం

- 3వ ఆల్ ఇండియా పోలీస్ క్రికెట్ టోర్నీకి తెలంగాణ పోలీస్ శాఖ ఆతిథ్యం
- డిసెంబరు 10 నుంచి21 వరకు ఆల్ ఇండియా పోలీస్ టీ20 (పురుషులు) క్రికెట్ టోర్నీ

రైతుల గోస పట్టని రేవంత్ సర్కార్

- ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు
- నదుల్లో జలాలు సాగుకు వినియోగించుకోకుండా సముద్రంలోకి వదిలేస్తున్నారు
- కాళేశ్వరం పంపులు ఆన్ చేయకుండా పంటలు ఎండబెడుతున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- 11న నిర్మల్‌లో భారీ సభ నిర్వహించనున్నట్లు వెల్లడి



సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థ పాలన, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే తెలంగాణలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. 'ఇది దేవుడు తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు.. రేవంత్‌రెడ్డి తన వైఫల్యాలతో ప్రజల నెత్తిన రుద్దిన కరువు..'అని మండిపడ్డారు. రాష్ట్రంలో సాగునీరు, యూరియా కొరత, విద్యుత్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. గోదావరి, కృష్ణా నదుల్లో నీళ్లు పారుతున్నా వాటిని సాగుకు వినియోగించుకోకుండా సముద్రంలోకి వదిలేస్తున్నారని, అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. 'చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుంది. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని ఎప్పుడు చేసుకుందామా అనే ఆలోచనలో ప్రజలు ఉన్నారు. తెలంగాణను ప్రస్తుత సంక్షోభం నుంచి బయటపడేయాలంటే కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ మళ్లీ గట్టెక్కుతుంది. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణకు 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి సదుపాయాలు అందించాం. రైతుబంధు, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా నిలిచాం. అయితే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు మోసపోయారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే అన్నీ చేస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మూడేళ్లు గడుస్తున్నా హామీలు ఎందుకు అమలు చేయలేదు? దీనిపై ప్రశ్నిస్తే మూడు నెలల్లో పిల్లలు పుడతారా అంటూ ముఖ్యమంత్రి మాట్లాడటం బాధ్యతారాహిత్యం. గోదావరి నుంచి 750 టీఎంసీలు, కృష్ణా నుంచి 250 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లింది. ఈ నీటిని వినియోగించుకుని ఉంటే కోటి ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉండేది. కాళేశ్వరం పంపులు ఆన్ చేస్తే ప్రాజెక్టుపై ఇంతకాలం చేసిన ఆరోపణలు తప్పని తేలిపోతాయనే భయంతోనే బటన్ నొక్కడం లేదు. దేవుడు తెలంగాణ ప్రజల కోసం నీళ్లు పంపిస్తే, మధ్యలో పూజారి రేవంత్‌రెడ్డి అడ్డుపడి బటన్ నొక్కకుండా అడ్డుకున్నారు. రైతుల కష్టాలను పరిష్కరించాల్సిన ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలకే ప్రాధాన్యం ఇస్తున్నారు..'అని కేటీఆర్ ధ్వజమెత్తారు. నవంబర్ 11న నిర్మల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.



హైదరాబాద్‌లో ఆల్ ఇండియా పోలీస్ టీ20 క్రికెట్ టోర్నీ

తెలంగాణ పోలీస్ శాఖ ఆతిథ్యంలో 2026 27 సంవత్సరానికి గాను మూడవ అఖిల భారత పోలీస్ టీ20 క్రికెట్ టోర్నమెంట్ పురుషుల విభాగం.. డిసెంబర్ 10 నుండి 21 వరకు హైదరాబాద్‌లో జరగనుంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు,పోలీస్ సంస్థల నుండి సుమారు 35 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే అవకాశం ఉంది. మంగళవారం డీజీపీ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో డీజీపీ సి.వి. ఆనంద్ సమీక్షా సమావేశం నిర్వహించి, టోర్నమెంట్ ఏర్పాట్లపై చర్చించారు. ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పోలీస్ క్రికెట్ టోర్నమెంట్‌కు తెలంగాణ ఆతిథ్యం ఇస్తుండటం పట్ల సంతోషం వ్యక్తం చేసిన డీజీపీ, ఈ క్రీడా పోటీలు విజయవంతంగా జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ టోర్నమెంట్ కోసం ఆరు ప్రధాన క్రికెట్ మైదానాలను, రెండు రిజర్వ్ మైదానాలను ఎంపిక చేశారు. మొయినాబాద్‌లోని ఆసిస్ నగర్‌లో ఉన్న క్రికెట్ మైదానాలను మ్యాచ్‌ల నిర్వహణ కోసం ఎంపిక చేసినట్లు కమిటీ సభ్యులు డీజీపీకి వివరించారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చే క్రీడాకారుల కోసం తెలంగాణ పోలీస్ అకాడమీలో వసతి కల్పించనున్నారు. క్రీడాకారులకు రవాణా సౌకర్యాలు, భోజన వసతి, మైదానాల నిర్వహణ, భద్రత మ్యాచ్‌ల సమన్వయం వంటి కీలక అంశాలపై డీజీపీ అధికారులతో చర్చించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. టోర్నమెంట్ నిర్వహణ కోసం పరిపాలన, రవాణా, మీడియా ప్రచారం, భద్రత, సాంకేతిక వ్యవహారాలు, మ్యాచ్ సమన్వయం ఆర్థిక వ్యవహారాల కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి, వాటికి బాధ్యతలను అప్పగించారు. హైదరాబాద్‌లో జరగనున్న ఈ జాతీయ స్థాయి క్రీడా పోటీలు విజయవంతమయ్యేలా, అన్ని ఏర్పాట్లను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని డీజీపీ అధికారులను ఆదేశించారు.



బుర్కా మాటున బంగారం మాయం!

- ఉప్పల్‌లో 30తులాల బంగారం చోరీ
- రూ.6 లక్షల నగదు అపహరణ
- గంటసేపు ఇంట్లోనే దుండగుడు..
- సీసీ కెమెరాలతో పోలీసుల వేట

చచ్చిపోతేనే బిల్లులు.. బతికుంటే పట్టించుకోరా?



హైదరాబాద్ సూర్యోదయ వార్త

కాంగ్రెస్ పాలనలో చచ్చిపోతేనే పనులు అవుతున్నాయా? బిల్లులు వస్తున్నాయా? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పౌరసరఫరాల సంస్థను రూ.లక్ష కోట్ల అప్పుల్లో ముంచారని, 16 నెలలుగా నిల్వ ఉంచిన రూ.600 కోట్ల విలువైన దొడ్డు బియ్యం పురుగులు, ఎలుకల పాలైందని ఆరోపించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో మంగళవారం నిర్వహించిన రాష్ట్రవ్యాప్త రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు రేషన్ డీలర్లకు నెలకు రూ.5 వేల గౌరవ వేతనం, క్వింటాలుకు రూ.300 కమిషన్, రేషన్ దుకాణాలను మినీ సూపర్ మార్కెట్లుగా మార్చే హామీలను కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చిందని గుర్తుచేశారు.

రూ.600 కోట్ల దొడ్డు బియ్యం వృథా..

- రూ.లక్ష కోట్ల అప్పుల్లో పౌరసరఫరాల సంస్థ
- రేషన్ డీలర్ల సమస్యలపై హరీశ్‌రావు ధ్వజం

ఓట్లు వేయించుకుని మూడేళ్లయినా హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. 17,200 మంది డీలర్ల సమస్యలపై చర్చించేందుకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయకోటి రాజుకు కనీసం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. రేషన్ దుకాణాలు, గోదాముల్లో లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం నిల్వ ఉండగా, వాటిని సకాలంలో వేలం వేసి విక్రయించకుండా వృథా చేశారని ఆరోపించారు. ఇప్పుడు నిల్వల్లో తరుగుకు డీలర్లను బాధ్యులను చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో పౌరసరఫరాల సంస్థ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని విమర్శించారు.

మరోవైపు క్యాంపు కార్యాలయాలు, క్రీడా కార్యక్రమాలకు వందల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వానికి డీలర్లకు నెలకు రూ.10 కోట్ల గౌరవ వేతనం ఇచ్చే మనసు లేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే డీలర్ల సంఘాన్ని చర్చలకు పిలిచి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అసెంబ్లీ, మండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు.

సైబర్ నేరాలు - మాదకద్రవ్యాల నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన.. సదస్సు...

ఏటూరు నాగారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం..



ఏటూరు నాగారం. ములుగు జిల్లా. అక్టోబర్ 27 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా ఏటూరునాగారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. బి. రేణుక అధ్యక్షతన సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమమును నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏటూరు నాగారం ఎస్సై మహేష్ కుమార్, రెండవ ఎస్సై కాంతారావు గార్లు హాజరై విద్యార్థులకు సైబర్ నేరాలు మరియు మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కల్పించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ లకు మరియు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు అదేవిధంగా ప్రస్తుతకాలంలో జరుగుతున్న కొన్ని సైబర్ నేరాలను వివరించి, వాటిని అధిగమించే విధానాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కెరీర్ఉ ప్లేస్మెంట్ సెల్ ఇంచార్జ్ డా. డి. నవీన్, ఎన్ ఎస్ ఎస్ఉ ఆంటీ డ్రగ్ సెల్ కన్వీనర్ సిహెచ్. వెంకటయ్య, డాక్టర్. పి. జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, జీవవేణి, రమేశ్, శ్రీధర్, భావన, భారతి, రాజశేఖర్, శ్రీకాంత్, ప్రశాంతి, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

సీజనల్ వ్యాధుల నివారణకు దోమల మందు పిచికారి..

- **ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు దోమతెరలు తప్పనిసరి వినియోగించుకోవాలి.**
- **గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు.**
- **గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ సర్పంచ్ - బోదే బోయిన భరత్ కుమార్ ..**



వాజేడు. ములుగు జిల్లా:. అక్టోబర్ 27 (సూర్యోదయ వార్త)

వర్షాకాలం అనంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, దోమల బెడద నుంచి గ్రామ ప్రజలకు విముక్తి కల్పించేందుకు వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీ సర్పంచ్ బోదెబోయిన భరత్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పగూడెం గ్రామంలో ఇంటింటికీ దోమల మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామాల్లో దోమల వ్యాప్తి పెరగడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్న నేపథ్యంలో, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పును తగ్గించేందుకు గ్రామంలోని ఇళ్ల పరిసరాలు, దోమలు పెరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో మందు పిచికారీ చేయడంపై దృష్టి సారించారు.గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, వ్యాధులు వ్యాప్తి చెందకముందే నివారణ చర్యలు చేపట్టడం అవసరమని ప్రతి ఒక్క కుటుంబంలో దోమతెరలు తప్పనిసరి వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతతో పాటు దోమల నియంత్రణకు ప్రజలు కూడా సహకరించాలని సూచించారు.

అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ములుగులో పోలీసుల సైకిల్ ర్యాలీ..



ములుగు, అక్టోబర్ 27(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ములుగులో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని, వారి త్యాగాలు పోలీసు శాఖకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని ఎస్పీ అన్నారు. ప్రజల భద్రత కోసం అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని సందేశమిచ్చారు.ఈ కార్యక్రమాన్ని ఆపరేషన్స్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి. తిరుపతి విజయవంతంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో అదనపు ఎస్పీ సదానందం, ములుగు ఎస్డీపీఓ నలువాల రవీందర్, సీఐలు దారం సురేష్, కుమార్, ఆర్ఐలు స్వామి, వెంకటనారాయణ, శ్రీకాంత్ తో పాటు పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, క్యూఆర్టీ ప్రత్యేక బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

ములుగు జిల్లాలో మూడు రోజులు వర్ష సూచన..!

ములుగు. అక్టోబర్ 27 - (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లాలో రాగల మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐ ఎండి హెచ్చరించింది. అక్టోబర్ 28. 29.30. తేదీల్లో ఉరుములు. మెరుపులు. ఈదురు గాలులతో కూడిన తీవ్ర వర్షాలు పడతాయని తెలిపింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. అత్యవసరమైతేనే బయటకు రావాలని జిల్లా అధికారులు ప్రజలకు సూచించారు...




పెనుగోలు ఆదివాసీల భూములకు పట్టాలు జారీ చేయాలి

- **అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందించిన.. ఆదివాసీ జాక్ నాయకులు...**
- **ఆదివాసీల భూములు ప్రాజెక్ట్ లకు ఇస్తే ఊరుకునేది లేదన్న ఆదివాసీ నాయకులు...**
- **పెసా గ్రామసభ ల ఆమోదం లేకుండా భూ సేకరణ చేయరాదు..**
- **గిరిజనేతరుల కబ్జాలో ఉన్న భూములు ప్రాజెక్ట్ లకు ఇవ్వండి...**

వెంకటాపురం. నూగూరు. ములుగు జిల్లా అక్టోబర్ 27 (సూర్యోదయ వార్త)

– రాష్ట్ర ప్రభుత్వం వందల ఏళ్లుగా సాగులో ఉన్న పెనుగోలు ఆదివాసీలకు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసి ఇప్పుడు ఆ భూములను మోడీ కుంట ప్రాజెక్ట్ కు ఇస్తాం అంటే ఊరుకునేది లేదని ఆదివాసీ సంఘాల జాక్ నాయకులు పూనెం సాయి, కొర్స నర్సింహా మూర్తి, యాసం రాజు, వాసం నాగరాజు లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం వీర భద్రవరం లో అదనపు జిల్లా కలెక్టర్ కలెక్టర్ మహేందర్ జీ కి వినతిపత్రం అందజేశారు. వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఆదివాసీ రైతులు కూడా ఆయనను కలవడం జరిగింది. ఆధునిక ప్రపంచానికి 20 కిలోమీటర్ల దూరం లో గుట్టల మధ్య పెనుగోలు





గ్రామం ఉందన్నారు. వందల ఏళ్ల నుండి అడవిని గుట్టలను నమ్ముకొని వాళ్లకున్న భూములను సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారని అన్నారు. వందల ఏళ్లుగా సాగులో ఉన్న భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా, వాళ్ళను కనీసం మనుషులుగా కూడా నాటి, నేటి పాలకులు చూడలేదు అన్నారు.విద్యకు, వైద్యానికి దూరంగా ఉన్నప్పుడు గుర్తులేని ఈ గ్రామం ఇప్పుడు ప్రభుత్వానికి గుర్తు వచ్చిందా అని మహేందర్ జీ ని నిలదీశారు. 1/59,1/70 పెసా వంటి రాజ్యాంగ బద్ద మైన చట్టాలను గౌరవించకుండా రెవిన్యూ ఉద్యోగులు తమ ఇష్టాను సారంగా ఆదివాసీల భూములను, ప్రభుత్వ భూములను ఇతర ప్రభుత్వ శాఖలకు కేటాయించడం సరికాదు అని నాయకులు అన్నారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించిన వలస గిరిజనేతరుల దెగ్గర ఉన్న ప్రభుత్వ భూములను ప్రాజెక్ట్ లకు కేటాయించాలని నాయకులు వినతిపత్రం లో పేర్కొనట్టు తెలిపారు. అమాయకులు అయిన ఆదివాసీల సాగు భూములను తీసుకుంటే ప్రత్యక్ష ఉద్యమాలు చెప్పడతామని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన రెవిన్యూ భూముల రీ సర్వే లో గిరిజనతరుల ప్రభుత్వ భూములను స్వాదినం చేసుకోవాలని మహేందర్ జీ ని కోరినారు. పెసా గ్రామసభలు పెట్టకుండా ప్రాజెక్ట్ లకు జూా భూములు తీసుకోవడం రాజ్యాంగ దిక్కరణ అవుతుందన్నారు. పాముూరు, డోలి, జెల్లా, చెలిమల గ్రామాలకు రోడ్డు మార్గం వేసినట్టు, పెనుగోలు గ్రామానికి రోడ్డు మార్గం వెయ్యాలని, పాఠశాల కూడా ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ ని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు పూనెం ప్రతాప్, ఎట్టి విద్యాసాగర్, కుంజ మహేష్, కంతి వెంకట కృష్ణ, కంతి విజయ్, పాయం అజయ్, వాసం నారాయణ, మహిళా నాయకులు ముర్రం రామలక్ష్మి, పద్మ, చిలకమ్మ, పెనుగోలు గ్రామ ఆదివాసీలు పాల్గొన్నారు....

ఆపదలో అండగా నిలిచిన బాడిశ నాగరమేష్ ..

రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ ఆటో కార్మిక బాధితుడికి 8 వేల సాయం...

మంగపేట. ములుగు జిల్లా. అక్టోబర్ 27

(సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

పేద ప్రజల కష్టాల్లో నేనున్నానంటూ ముందుకు వస్తున్నాడు బాడిశ నాగరమేష్. సేవే లక్ష్యంగా చేసుకుని ప్రజలకు అండగా నిలుస్తున్నాడు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన శ్రీనివాస రెడ్డి ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబానికి జీవనాధారమైన ఆటో కూడా పూర్తిగా దెబ్బతింది. దీంతో ఆ కుటుంబం ఇబ్బందుల్లో పడింది. గాయాల బాధ ఒకవైపు, బతుకుదెరువు ఆగిపోవడం



మరోవైపు ఆ కుటుంబాన్ని కుంగదీసింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ ములుగు జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేష్ వెంటనే స్పందించాడు. పస్రా గ్రామానికి స్వయంగా వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పాడు. తన వంతుగా 8 వేల రూపాయల ఆర్థిక సాయం అందించాడు. ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చాడు. బాడిశ నాగరమేష్ గ్రామీణ ప్రాంతాల్లో పేద, బడుగు ప్రజలకు సేవ చేయడంలో ఎప్పుడూ ముందుంటాడు. ఆపదలో ఉన్నవారికి ఆశాజ్యోతిలా నిలుస్తున్నాడని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు.ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహా నాయక్, మండల మాజీ అధ్యక్షుడు, పస్రా మాజీ ఎంపీపీ శ్రీనివాస రెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, మాజీ ఎంపీటీసీలు లకావత్ చందులాల్, వెలిశాల స్వరూప, బాలాజీనగర్ సర్పంచ్ మాలోత్ గాంధీ, పస్రా గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస చారి, వెంకట రాములు, గడ్డం సారయ్య, రవీందర్ రెడ్డి, పుల్లారావు, సాంబుల్, మహేష్, సంతోష్, ఇందారపు రమేష్, రూప భద్రయ్య, మునిగేల నరేష్ పాల్గొన్నారు..

కొమరం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- **ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహా విప్లవ వీరుడు కొమరం భీమ్..**
- **మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు**

మంగపేట ములుగు జిల్లా , అక్టోబర్ 27:(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో మంగళవారం ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వీర యోధుడు కొమరం భీమ్ 87వ వర్ధంతి కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై బస్టాండ్ ఎదురుగా ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆదివాసీల హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడు కొమరం భీమ్ అని కొనియాడారు.“జల్,జంగిల్,జమీన్ “(నీరు,అడవి, భూమి) అనే నినాదంతో పాటు,“మా పాలన -- మా



రాజ్యం” అనే ఆశయంతో ఆదివాసీ ప్రజలను ఏకం చేసి,వారి హక్కుల పరిరక్షణ కోసం ధైర్యంగా పోరాడిన మహా విప్లవ వీరుడని పేర్కొన్నారు.కొమరం భీమ్ పోరాట స్ఫూర్తి,త్యాగం,ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల హక్కులు,ఆత్మగౌరవం, స్వయం పాలన సాధన కోసం ఐక్యంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీ భద్రాచల సీతారామ చంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్ పూజారి సురేందర్,ఏటూరు నాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు,రాజుపేట మాజీ సర్పంచ్ చందర్లపాటి శ్రీనివాస్ రావు,యాలం రమేష్,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యంపెల్లి వీరస్వామి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాడిషా ఆదినారాయణ, పూణెం ప్రశాంత్,మండల నాయకులు గూడూరు రంజిత్,కబ్బాక లక్ష్మణ్,బిలుపాటి నరేశ్,బూర్గుల సతీష్,దాసరి ఎల్లయ్య,బోడ రామచంద్రం,రావుల కేశవరావు,లంజపెల్లి రవి మరియు తదితరులు పాల్గొన్నారు..

అర్నబ్ తుపానుపై అప్రమత్తంగా ఉండాలి..

- **మండలాల్లోనే అధికారులు అందుబాటులో ఉండాలి.**
- **పంటల రక్షణ, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలి.**
- **ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

ములుగు. అక్టోబర్ 27 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)


– అర్నబ్ తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశమున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. ప్రజలకు ముందస్తు సమాచారం అందిస్తూ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో గూగుల్ మీట్ నిర్వహించి మండలాల వారీగా ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారం అక్టోబర్ 28 ఉదయం 8:30 గంటల నుంచి 29 ఉదయం 8:30 గంటల వరకు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలతోపాటు కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గంటకు 50--60 కిలోమీటర్ల



వేగంతో ఈదురుగాలులు వీచే సూచనలున్నాయని, 30వ తేదీ ఉదయం వరకు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తత కొనసాగించాలని సూచించారు.రాబోయే మూడు రోజుల పాటు అధికారులు తమ ప్రధాన కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, మండల సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని సిబ్బందికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. రాత్రి వేళల్లో స్పందించేందుకు ప్రతి మండలంలో ఒక సీనియర్ అధికారిని నియమించి, వారి పేరు, ఫోన్ నంబరుతోపాటు విధుల్లో ఉండే సిబ్బంది వివరాలను జిల్లా కార్యాలయానికి పంపించాలని సూచించారు.రైతులను ముందుగానే అప్రమత్తం చేసి పంట రక్షణ చర్యలపై వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు అందించాలన్నారు. వరద ముప్పున్న ప్రాంతాల్లోని గర్భిణులను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలన్నారు .అగ్నిమాపక, మత్స్య, నీటిపారుదల శాఖలు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన ప్రాంతాల్లో పడవలు, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందం ఏటూరునాగారం చేరుకుందని తెలిపారు.గోదావరికి ఎగువ నుంచి వచ్చే వరద ప్రవాహాన్ని నిరంతరం అంచనా వేయాలని ఆదేశించారు. స్థానిక వాగులు తక్కువ సమయంలోనే ఉప్పొంగే ప్రమాదమున్నందున జంపన్నవాగు, దయ్యాలవాగు, జీడివాగు, గుండ్లవాగు ప్రాంతాల్లో సిబ్బందిని నియమించి పర్యవేక్షించాలన్నారు. చెరువు కట్టలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచి, అవసరమైన చోట రాకపోకలను నియంత్రించాలని సూచించారు.ఈదురుగాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలే ప్రమాదమున్నందున సంబంధిత శాఖలు సిద్ధంగా ఉండాలన్నారు. విద్యుత్, తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే స్పందించాలని ఆదేశించారు. ప్రజలు ఉరుములు, మెరుపుల సమయంలో పక్కా భవనాల్లో ఆశ్రయం పొందాలని, చెట్ల కింద నిలబడవద్దని, వాగులు, వరద ప్రవాహాలను దాటవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు...

ఫోటో వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం.

- మంగపేట మండలానికి దక్కిన కీలక జిల్లా స్థాయి పదవులు..
- జిల్లా ఉపాధ్యక్షుడిగా అక్కపెల్లి రాజేష్, ఆర్గనైజర్‌గా పూజారి శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ..



మంగపేట, అక్టోబర్ 27 (సూర్యోదయ వార్త)

ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన పాలకవర్గం మంగళవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టింది. ఇటీవలే ముగిసిన జిల్లా సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంగపేట మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ యూనియన్‌కు జిల్లా స్థాయిలో కీలక పదవులు దక్కడం విశేషం. మంగపేట మండలానికి చెందిన అక్కపెల్లి రాజేష్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, పూజారి శ్రీనివాస్ జిల్లా ఆర్గనైజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. మంగపేట మండల నాయకులకు జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించి ఆదరించినందుకు గాను, ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘం అధ్యక్షుడు గాదె లింగమూర్తికి మంగపేట మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్లకొండ ప్రవీణ్ కుమార్, కార్యవర్గం, సభ్యులు మరియు నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ఉపాధ్యక్షుడు అక్కపెల్లి రాజేష్, ఆర్గనైజర్ పూజారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల సంక్షేమానికి, వారి వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తామని తెలిపారు. సంఘం బలోపేతానికి, సభ్యుల సంక్షేమానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని వారు స్పష్టం చేశారు. అనంతరం మంగపేట మండల ఫోటోగ్రాఫర్లు అందరూ కలిసి జిల్లా ఉపాధ్యక్షుడు అక్కపెల్లి రాజేష్, ఆర్గనైజర్ పూజారి శ్రీనివాస్‌లకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు...

ప్రభుత్వ పాఠశాలల సమగ్ర వివరాలు వెల్లడించాలి..

ఎస్ఎఫ్ఐ మంగపేట మండల కార్యదర్శి చెట్టుపల్లి చందు.


మంగపేట, అక్టోబర్ 27:(సూర్యోదయ వార్త.)



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల వివరాలు, ఖాళీ పోస్టులు, మౌలిక వసతులు, ప్రభుత్వ నిధుల వినియోగానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించాలని ఎస్ఎఫ్ఐ మంగపేట మండల కార్యదర్శి చెట్టుపల్లి చందు డిమాండ్ చేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంగపేట మండలంలోని గ్రామాల వారీగా ప్రభుత్వ పాఠశాలల సంఖ్య, తరగతుల వారీగా విద్యార్థుల వివరాలు, పనిచేస్తున్న ఉపాధ్యాయుల సంఖ్య, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల వివరాలను వెల్లడించాలని కోరారు. అలాగే పాఠశాలల్లో తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, బాలబాలికలకు వేర్వేరు మరుగుదొడ్లు, విద్యుత్, ప్రహరీ గోడలు, ఆటస్థలాలు వంటి మౌలిక వసతుల వివరాలను అందించాలని డిమాండ్ చేశారు.గత మూడేళ్లలో పాఠశాలల అభివృద్ధి, మరమ్మతుల కోసం మంజూరైన నిధులు, ఖర్చు చేసిన మొత్తాలు, మౌలిక సదుపాయాల కొరతతో ఇబ్బందులు పడుతున్న పాఠశాలల అభివృద్ధికి అధికారులు తీసుకున్న చర్యల వివరాలను వెల్లడించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని చెట్టుపల్లి చందు స్పష్టం చేశారు..

రమణక్కపేటలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

పంచాయతీ కార్యదర్శికి మాల మహానాడు నాయకుల వినతిపత్రం..



మంగపేట,. ములుగు జిల్లా అక్టోబర్ 27(సూర్యోదయ వార్త)

గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం తగిన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మాల మహానాడు నాయకులు రమణక్కపేట గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శికి, స్పెషల్ ఆఫీసర్ కు మంగళవారం వినతిపత్రం (మెమోరాండం) సమర్పించారు.ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు మంచాల నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ... రమణక్కపేట గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డుకు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తరం వైపు డాక్టర్ ముస్తఫా భూమి, దక్షిణం వైపు కనుకుంట్ల వెంకటయ్య భూమి సరిహద్దులుగా ఉన్న స్థలాన్ని అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు కేటాయించాలని వారు కోరారు.మహనీయుడు అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం వల్ల ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని నాయకులు పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు సానుకూలంగా స్పందించి త్వరగా స్థల పరిశీలన చేసి మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బూర్గుల కల్పన, లకమల్ల వెంకటేష్, యరం మహేష్, లకమల్ల వెంకటకృష్ణ, సాయి, గుండేటి రాజు, ఓదెల సుధీర్, ఇల్లెందుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

ఎల్‌నినో నేపథ్యంలో తాగునీటి సరఫరాకు ముందస్తు చర్యలు చేపట్టాలి

- నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు తాగునీటి వసతులపై ప్రత్యేక కార్యాచరణ..
- ఉపాధి పనుల్లో కూలీల భాగస్వామ్యాన్ని పెంచాలి..
- క్షేత్రస్థాయి పర్యవేక్షణతో నిర్దేశిత గడువుల్లో లక్ష్యాలు పూర్తి చేయాలి..
- ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.





ములుగు. అక్టోబర్ 27 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఎల్‌నినో నేపథ్యంలో తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.తాగునీటి వనరులు, సరఫరా వ్యవస్థల పరిస్థితిని ఆవాసాల వారీగా పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల భాగస్వామ్యాన్ని పెంచుతూ, నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలన్నారు. మంగళవారం ములుగు కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, ఉపాధి హామీ విభాగాల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎల్‌నినో సన్నద్ధత, తాగునీటి వసతులు, జలసిరి పనులు, ఉపాధి కూలీల హాజరు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పనిదినాల కల్పన తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు జిల్లాలోని అన్ని ఆవాసాల్లో తాగునీటి సరఫరా మౌలిక వసతులపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. గ్రిడ్ ద్వారా ఆవాసాలు, పట్టణ ప్రాంతాలకు అందుతున్న శుద్ధి చేసిన నీటి సరఫరాతోపాటు, గ్రామాల్లో ప్రతి ఇంటికీ నీరు చేరుతున్న తీరును పరిశీలించాలని ఆదేశించారు.ప్రత్యేక కార్యాచరణకు ముందుగా నవంబర్ రెండో వారంలోగా మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ ఈఈలు, జిల్లా పంచాయతీ అధికారి సమన్వయంతో మండల స్థాయి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఇంట్రా, గ్రిడ్ ఏఈలు, ఏఈఈలు, ఎంపీఓలు, సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో మండల బృందాలను ఏర్పాటు చేసి, రోజువారీ పర్యటనల ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ మోటార్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. పైపులైన్లు, స్లూయిస్ వాల్వుల వద్ద లీకేజీలను అరికట్టాలని సూచించారు. ఓవర్‌హెడ్ నీటి ట్యాంకులను నిర్ణీత తేదీల్లో శుభ్రపరచడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ట్యాంకుల మ్యాన్‌హోల్ మూతలు, కీటకాలు ప్రవేశించకుండా ఉండే వెంటిలేటర్ల జాలీలు, మెట్ల పరిస్థితిని పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయాలన్నారు.నీటి శుద్ధికి క్రమం తప్పకుండా బ్లీచింగ్ పౌడర్ వినియోగిస్తూ, సరఫరా చివరి ప్రాంతంలో అవశేష క్లోరిన్ స్థాయిని పరీక్షించాలని సూచించారు. అవసరమైన బ్లీచింగ్ పౌడర్ నిల్వలు అందుబాటులో ఉంచాలని, ప్రతి ఇంటి నల్లా కనెక్షన్ పనిచేసేలా చూడాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు నీటి ట్యాంకర్లను సిద్ధంగా ఉంచడంతోపాటు నిర్వహణ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు.భూగర్భ జలమట్టాలు తగ్గడం, స్థానిక నీటి వనరులు ఎండిపోవడం, తాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్న ఆవాసాలను ముందుగానే గుర్తించాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం ఉన్న నీటి వనరుల స్థిరత్వం, సరఫరా వ్యవస్థ సామర్థ్యం, నీటి నిల్వ సదుపాయాలు, స్థానిక ప్రత్యామ్నాయ వనరులను అంచనా వేయాలన్నారు. సమస్యాత్మక ఆవాసాల వివరాలను కార్యాచరణ ప్రణాళికతో సహా సంబంధిత ఈఈ, జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. అవసరమైన చోట ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లు చేపట్టేలా గ్రామ పంచాయతీలకు సూచనలు ఇవ్వాలన్నారు.మండల బృందాలు ఆవాసాల వారీగా రోజువారీ నివేదికలను మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ, జిల్లా పంచాయతీ అధికారికి అందించాలని సూచించారు. వాటిని క్రోడీకరించి జిల్లా స్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పెండింగ్ సమస్యలను అవసరానికి అనుగుణంగా మండల, జిల్లా స్థాయి సమావేశాల్లో పరిష్కరించాలన్నారు.ఉపాధి హామీ పనులపై సమీక్షిస్తూ గ్రామ పంచాయతీలు, ఆవాసాల వారీగా కూలీల హాజరును పరిశీలించి, తక్కువగా ఉన్న చోట పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు ఉపాధి పనిదినాల కల్పన, సంబంధిత వివరాల నమోదుపై దృష్టి సారించాలన్నారు. గత పనుల చెల్లింపుల్లో ఆలస్యం, సాఫ్ట్‌వేర్‌లో వివరాల నమోదుకు సంబంధించిన సమస్యలను అధికారులు వివరించారు. నీటి కుంటలు, ఇందిరా జలప్రభ, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, వర్మీ కంపోస్టు ట్యాంకులు తదితర పనులకు అంచనాల సమర్పణ నుంచి అనుమతుల మంజూరు వరకు ప్రతి దశను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని.. విజయంవైపు సాగాలి..

- క్రీడాస్ఫూర్తితో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలి.
- ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు





ములుగు.అక్టోబర్ 27 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని విజయంవైపు సాగాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు విద్యార్థులకు సూచించారు. మంగళవారం ములుగు జిల్లా జాకరం గురుకుల పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పీఎం శ్రీ క్రీడా పోటీలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థినీ విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. అనంతరం టాస్ వేసి ఆటలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓడిపోయినంత మాత్రాన బాధపడాల్సిన అవసరం లేదని, లోపాలను సరిదిద్దుకొని మరింత పట్టుదలతో సాధన చేయాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో నైపుణ్యాలను మెరుగుపరుచుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు.జిల్లాలోని 11 పీఎం శ్రీ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అండర్--14, అండర్--17 బాలబాలికలకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీతోపాటు 100, 200, 400 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో విభాగాల్లో పోటీలు నిర్వహించారు. జాకరం పాఠశాల ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. విజేతలకు స్వర్ణ, రజత, కాంస్య పతకాలు, ట్రోఫీలు అందజేశారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని, వారి సమగ్ర వికాసానికి దోహదపడతాయని అన్నారు. జాకరం పాఠశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎ. వెంకటేశ్వర్లు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి వి. జగదీష్, జిల్లా పీఈటీఏ అధ్యక్షులు గుండెబోయిన మల్లయ్య, కార్యదర్శి బటూరి వేణు, జాకరం పీడీ వెంకట్‌రెడ్డి, పీఈటీలు చంద్రకళ, నాగేందర్, రాజు, దీప్తి, కవిత, లక్ష్మీనారాయణ, అవినాష్, పద్మశ్రీ సుహాసి, కృష్ణ శరత్‌రెడ్డి, పీఎం శ్రీ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...



వాజేడులో ఘనంగా కొమరం భీమ్ 86వ వర్ధంతి..

కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆదివాసి నవనిర్మాణ సేనా నాయకులు..





వాజేడు. ములుగు జిల్లా. అక్టోబర్ 27 (సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో మంగళవారం కొమరం భీమ్ వర్ధంతిని (ఏఎన్ఎస్)ఆదివాసి నవనిర్మాణ సేనా నాయకులు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగ నిర్వహించినారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి పెనుగోల్ అనే గ్రామం బ్రిటీస్ కాలం నుంచి ఉన్నటువంటి గ్రామం అక్కడ ఆనాటి నుండి అక్కడవున్న గ్రామ ప్రజలు అక్కడవున్న భూమిని నమ్ముకొని బ్రతికిన పరిస్థితి అప్పుడు ఏ ప్రభుత్వలు కూడా పట్టించుకున్న దాఖలాలు లేవు జ్వరం వచ్చిన జబ్బులు వచ్చిన భుజాల మీద మోసుకెళ్లిన పరిస్థితి ఏ ప్రభుత్వ ఫలాలు మాకు అందకపోయినా మేము మా భూమిలో పండిన పంటలు తింటూ ఎంతో సంతోషంగా ఉన్నాము కానీ పాలక ప్రభుత్వలు మాత్రం మా గ్రామం వచ్చి భూ సర్వేలు చేయలేదు మభూములకు పట్టాలు ఇవ్వలేదు ఒక్కసారి వచ్చి తూతుమంత్రంగా సర్వే నిర్వహించి నట్లుగా చేసి కొంత మందికి మాత్రమే పట్టాలు ఇచ్చి అందరికీ ఇచ్చామని చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు వచ్చి మేము సాగుచేస్తున్న భూమిని లాక్కొని ఫారెస్ట్ వాళ్లకు అప్పజెప్పాలని రెవెన్యూ అధికారులు చూస్తున్నారని ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి పీసా గ్రామసభ నిర్వహించకుండా గ్రామస్థులకు తెలియకుండా ఒక దొంగల లాగ రెవెన్యూ మరియు ఫారెస్ట్ మరియు ఇరిగేషన్ అధికారులు పెనుగోలు గ్రామం వెళ్ళి సర్వే నిర్వహించడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో అదితేలుసుకున్న ఆదివాసి నవనిర్మాణ సేనా సోషల్ మీడియా ప్రతినిధి పాయం అజయ్ కుమార్ మరియు ఆదివాసి నాయకులు మరియు గ్రామస్తులు పెనుగోలు గ్రామం వెళ్ళి సర్వే నిర్వహించడానికి సిద్ధమైన అధికారులను అడ్డుకొని మా భూములలో మాకు తెలియకుండా సర్వే నిర్వహించడం చట్టవిరుద్ధమని ఇది ఏజెన్సీ 5 వ షెడ్యూల్ ప్రాంతమని ఇక్కడ 1/70 చట్టం మరియు పీసా చట్టం అమలులో ఉందని ఇక్కడ పీసా గ్రామ సభలు నిర్వహించకుండా భూసర్వేలు చేయకూడదని అన్నారు.దానితో అధికారులు వెనుతిరిగారు.మా పెనుగోలు గ్రామం లో మేము సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని లేని పక్షాన మేము ఏఎన్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేసి మా భూములు మాకు దక్కేవరకు మా ప్రాణం ఉన్నంత వరకు పోరాడుతామని వాజేడు మండల తహసీల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎస్ ఆదివాసి నవనిర్మాణ సేనా ములుగు జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్, ఏ ఎన్ ఎస్ రాష్ట్ర సోషల్ మీడియాలో ప్రతినిధి పాయం అజయ్,వాజేడు మండల కార్యదర్శి తల్లడి ప్రసాద్,యలం.అశోక్ తల్లడి నానబాబు, నాయకులు పాయం శివ, బొగ్గుల నారాయణ,శంకర్, రాంబాబు, రాజేష్, రమేష్,సూరి, జానకి, కమల, సమ్మక్క, సారక్క, సావిత్రి, సతీష్, పెనుగోలు గ్రామస్తులు పాల్గొన్నారు...

సర్ నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నాం

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించిన నిర్ణయాలు అన్నింటినీ ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యులు ఏకగ్రీవంగానే తీసుకున్నారని భారత ఎన్నికల సంఘం సుప్రీం కోర్టుకు తెలిపింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఇతర ఇద్దరు ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలను పట్టించుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణలను తోసిపుచ్చింది. ఇదే సమయంలో సర్ ఉత్తర్వుల ద్వారా ఓటరు నమోదు కోసం ఉపయోగించేటువంటి ఫారం- 6 ను కూడా సవరించలేదని స్పష్టం చేసింది. సీఈసీ పనితీరు, ఎన్నికల సంఘం తీసుకున్న కొన్ని నిర్ణయాల చట్టబద్ధతను సవాలు చేస్తూ రాకేశ్ కుమార్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌కు సమాధానంగా ఈసీ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భాను ప్రకాశ్ దాఖలు చేసిన ఈ అఫిడవిట్‌కు సీఈసీతో పాటు మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు కూడా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు.



ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక ప్రచురించిన రిపోర్ట్ ప్రకారం- సర్ ప్రక్రియకు సంబంధించి 14 కీలక నిర్ణయాలు తీసుకునే సమయంలో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారని ఆరోపణలు వచ్చాయి. అయితే ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి 2025 జూన్ 24, 2025 అక్టోబర్ 27, 2026 మే 14 తేదీల్లో జారీ చేసిన మూడు ఉత్తర్వులు కమిషన్ ఏకగ్రీవ నిర్ణయాలేనని ఈసీ తన తాజా అఫిడవిట్‌లో స్పష్టం చేసింది.

అభిప్రాయాలు, ఆలోచనలన్నీ తుది నిర్ణయాలు కావు!

ఫైళ్ల పరిశీలన సమయంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ లేదా ఇతర కమిషనర్లు వ్యక్తపరిచే అభిప్రాయాలు, ప్రశ్నలు, సూచనలు, వ్యాఖ్యలను మాత్రమే కమిషన్ తుది నిర్ణయాలుగా పరిగణించలేమని ఈసీ వివరించింది. సాధారణంగా ఒక ఫైల్ ముందుగా ఒక ఎన్నికల కమిషనర్ వద్దకు, ఆ తర్వాత రెండో కమిషనర్ దగ్గరికి, చివరికి సీఈసీ వద్దకు వెళ్తుందని పేర్కొంది. 2023లో రూపొందించిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, సర్వీస్ నిబంధనలు, పదవీ కాలానికి సంబంధించిన చట్టంలోని సెక్షన్ 18 ను కూడా ఈసీ ఈ సందర్భంగా ప్రస్తావించింది. దీని ప్రకారం- సాధ్యమైనంత వరకు నిర్ణయాలను ఏకగ్రీవంగా తీసుకోవాలని, అలా సాధ్యం కాకపోతే మెజార్టీ ఆధారంగా నిర్ణయం తీసుకోవచ్చని ఎన్నికల సంఘం- సుప్రీం కోర్టుకు తెలిపింది. ఇంకా పిటిషన్‌లోని ఆరోపణలు ప్రధానంగా వార్తా పత్రిక కథనాన్ని ఆధారంగా చేసుకున్నవేనని, పిటిషనర్ సంబంధిత అధికారులతో స్వతంత్రంగా వాస్తవాలను నిర్ధరించుకోలేదని కమిషన్ వాదించింది. అందువల్ల ఈ పిటిషన్ అసలు విచారణకే అర్హత పొందాల్సింది కాదని, ఇంకా తాము అంతర్గత ఫైల్స్ లేదా నోట్స్‌ను మీడియాకు కూడా విడుదల చేయలేదని వెల్లడించింది. కాబట్టి సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని కోరిన పిటిషన్ చట్టబద్ధంగా నిలబడదని ఈసీ వాదించింది.

ఫారం- 6 ను కూడా సవరించలేదు

ఓటర్ల జాబితాలో పేర్లను చేర్చడానికి ఉపయోగించే ఫారం- 6 ను సర్ ఉత్తర్వుల ద్వారా సవరించారన్న ఆరోపణలను కూడా ఎన్నికల సంఘం ఖండించింది. అయితే ఓటరు నమోదు నిబంధనలు, 1960 కింద నిర్దేశించిన ఫారంలో మార్పులు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికే ఉంటుందని వివరించింది. సర్ ఉత్తర్వుల సమయంలో తాము కోరిన డిక్లరేషన్ ఒక ప్రత్యేక డాక్యుమెంట్ మాత్రమేనని, దానినే ఫారం- 6 ను సవరించినట్లుగా పరిగణించవద్దని తెలిపింది. గతంలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితాలతో తమకు లేదా తమ తల్లిదండ్రులు, తాత ముత్తాతలకు ఉన్న సంబంధాన్ని వివరించాలని దరఖాస్తుదారులను కోరడం వివాదానికి కారణమైంది. ఈ మార్పులపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు తెలిపారని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రచురించింది. అయితే ఇక్కడ ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రాసెస్‌లో డిక్లరేషన్‌ను చూపించిన తీరు వల్ల ఫారం- 6 ను సవరించినట్లు భావించే అవకాశం ఉందని ఈసీ అంగీకరించింది. ఈ సమస్యను పరిష్కరించడానికి 2026, అక్టోబర్ 21 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో ఫారం- 6, సర్ డిక్లరేషన్‌ను రెండు వేర్వేరు భాగాలుగా చూపిస్తామని తెలిపింది.

దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యానికి పెద్దపీట

బ్రిక్స్ దేశాల మధ్య పార్లమెంటరీ సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై భారత్ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం బ్రిక్స్ సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాల నుంచి వచ్చిన పార్లమెంటరీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. దిల్లీలోని సంవిధాన్ సదన్‌లో జరుగుతున్న 12వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరమ్ ప్రారంభ సమావేశం అనంతరం ఈ భేటీ జరిగింది.

వివిధ దేశాలకు చెందిన పార్లమెంటు సభ్యులను ప్రధాని నరేంద్ర మోదీ సాదరంగా ఆహ్వానించారు. తర్వాత కొంతమంది సభ్యులతో ముచ్చటించిన మోదీ, పార్లమెంట్ భవన సముదాయంలో బ్రిక్స్ సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాల ప్రతినిధులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. అనంతరం బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరమ్‌ను ఉద్దేశించి ప్రసంగించిన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, అంతర్జాతీయ వేదికలపై గ్లోబల్ సౌత్ దేశాల గొంతుకను బలంగా వినిపించాల్సిన బాధ్యత బ్రిక్స్ దేశాలపై ఉందన్నారు. సంస్కృతి, భాషా పరంగా వైవిధ్యాలు ఉన్నప్పటికీ, ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసమే బ్రిక్స్ దేశాలను ఐక్యంగా ఉంచుతోందని తెలిపారు. యుద్ధాలు, ఆర్థిక అస్థిరత, వాణిజ్య ఉద్రిక్తతలు, ఉగ్రవాదం వంటి సవాళ్లతో ప్రపంచం అనిశ్చితిని ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవడానికి చర్చలు, దౌత్యం ఎంతో అవసరమని ఓంబిర్లా పేర్కొన్నారు.

పార్లమెంటరీ వ్యవస్థలో ఆవిష్కరణలు అవసరం

ప్రజాస్వామ్య సంస్థల పనితీరును మెరుగుపరచడంలో ఆవిష్కరణలు కీలక పాత్ర పోషిస్తాయని లోక్‌సభ స్పీకర్ పేర్కొన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడమే ఆవిష్కరణ కాదని, కొత్త ఆలోచనలు, ప్రగతిశీల విధానాలు, సంస్థాగత సంస్కరణలు కూడా అందులో భాగమేనని వివరించారు. ఈ మార్పుల ద్వారా పార్లమెంటరీ వ్యవస్థను మరింత సమర్థంగా, పారదర్శకంగా, ప్రజల భాగస్వామ్యానికి అనుకూలంగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. చర్చల నాణ్యతను పెంచడం, ప్రజలతో అనుసంధానాన్ని మెరుగుపరచడం, వారి మారుతున్న అంచనాలకు అనుగుణంగా స్పందించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెరగాలంటే పార్లమెంట్లు పారదర్శకంగా పనిచేయడంతో పాటు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.



దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం

యువత ఆశయాలు, ఆలోచనలు, సమస్యలను పార్లమెంట్లు శ్రద్ధగా వినాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. యువతలోని శక్తి, సృజనాత్మకత, నైపుణ్యాలను దేశ అభివృద్ధికి ఉపయోగపడేలా మార్గనిర్దేశం చేయాల్సిన బాధ్యత పార్లమెంట్లపై ఉందని అన్నారు. వారి ఆశలు, ఆందోళనలను అర్థం చేసుకుని, విధాన రూపకల్పనలో యువత అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలు కాలానుగుణంగా మారుతున్నందున పార్లమెంటరీ వ్యవస్థలు కూడా ఆ మార్పులకు అనుగుణంగా అభివృద్ధి చెందాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాజ్యాంగం కల్పించిన అధికారాలే ప్రజాస్వామ్య సంస్థల బలం కాదని, నిర్మాణాత్మక చర్చలు, ఏకాభిప్రాయ సాధన, పారదర్శకత, ప్రజలకు జవాబుదారీతనం కూడా అంతే ముఖ్యమని వివరించారు.

పార్లమెంటరీ సహకారంపై చర్చలు

బ్రిక్స్ దేశాల పార్లమెంటరీ నేతలు, ప్రతినిధులను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన ఈ ఫోరమ్ పరస్పర సహకారాన్ని పెంపొందించడం, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంపై చర్చించేందుకు అవకాశం కల్పిస్తోంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

పలు దేశాల ప్రతినిధుల హాజరు


ఈ ఫోరమ్‌లో బ్రెజిల్, రష్యా, చైనా, ఈజిప్ట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), ఇరాన్ వంటి బ్రిక్స్ సభ్య దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. భాగస్వామ్య దేశాల నుంచి బెలారస్, క్యూబా, థాయ్‌లాండ్, ఉగాండా, వియత్నాం, ఉజ్బెకిస్థాన్, కజకిస్థాన్ ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ తరఫున విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్‌తో పాటు పలువురు పార్లమెంటు సభ్యులు కూడా విదేశీ ప్రతినిధులతో సమావేశమయ్యారు.

రక్షణ రంగానికి భారీ బూస్ట్

న్యూఢిల్లీ: దేశ రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ దళాల కోసం రూ. 2.12 లక్షల కోట్ల విలువైన సైనిక పరికరాల కొనుగోలు ప్రతిపాదనలకు రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) ఆమోదం తెలిపింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కొనుగోళ్లలో తేలికపాటి బహుళ ప్రయోజన హెలికాప్టర్లు, దీర్ఘశ్రేణి కామికేజ్ డ్రోన్లు, ఆధునిక ఆయుధ వ్యవస్థలు, నిఘా పరికరాలు ఉన్నాయి.

సైన్యం కోసం ఆధునిక ఆయుధ వ్యవస్థలు

భారత సైన్యం కోసం అధిక చలనశీలత కలిగిన వాహనాలు, స్వయంచాలక ట్రాక్డ్ గన్ వ్యవస్థలు, గన్‌షాట్ రెస్పాన్స్ సిస్టమ్ (జీఎస్ఆర్ఎస్), తేలికపాటి బహుళ ప్రయోజన హెలికాప్టర్లు, అత్యల్prev శ్రేణి వైమానిక రక్షణ వ్యవస్థలు (వీఎస్‌హెచ్ఓఆర్ఏడీఎస్), డ్రోన్లను ఎదుర్కొనే వ్యవస్థలు (సీ-యూఏఎస్) కొనుగోలుకు ఆమోదం లభించింది. అలాగే ఇతర డ్రోన్ వ్యవస్థలు, మానవరహిత వైమానిక నిఘా వ్యవస్థలు, సమీకృత నిఘా-దాడి వ్యవస్థలు, దీర్ఘశ్రేణి కామికేజ్ డ్రోన్ల కొనుగోలుకు కూడా డీఏసీ పచ్చజెండా ఊపింది. ఈ వాహనాలు కఠినమైన భౌగోళిక పరిస్థితుల్లో సైన్యం కదలికలను, రవాణా సామర్థ్యాలను మెరుగుపర చనున్నాయి. స్వయంచాలక ట్రాక్డ్ గన్ వ్యవస్థలు వేగంగా కదులుతూ కాల్పులు జరిపేందుకు ఉపయోగపడతాయి. గన్‌షాట్ రెస్పాన్స్ సిస్టమ్ యుద్ధరంగంలో కాల్పులకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించడంలో తోడ్పడుతుంది. తేలికపాటి బహుళ ప్రయోజన హెలికాప్టర్లను భారత సైన్యం, వైమానిక దళం వినియోగించనున్నాయి.



నిఘా, శోధన, రక్షణ చర్యలు, సైనికుల తరలింపు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి అవసరాలకు వీటిని ఉపయోగించవచ్చు. అత్యల్prev శ్రేణి వైమానిక రక్షణ వ్యవస్థలు సమీప దూరంలో ఎదురయ్యే వైమానిక ముప్పులను అడ్డుకోవడానికి ఉపయోగపడతాయి. డ్రోన్లను గుర్తించి ఎదుర్కొనే వ్యవస్థలు సైనిక స్థావరాలు, యుద్ధ ట్యాంకులు, ఇతర కీలక రక్షణ వనరుల భద్రతను పెంచడంలో సహాయపడతాయి.

నౌకాదళం కోసం క్షిపణి నిరోధక వ్యవస్థలు

భారత నౌకాదళం కోసం యాక్టివ్ ఆఫ్‌బోర్డ్ డెకాయ్ సిస్టమ్ (ఏఓడీఎస్)తో పాటు ఇతర కీలక నౌకాదళ పరికరాల కొనుగోలుకు కూడా ఆమోదం లభించింది. శత్రువుల నౌకా విధ్వంసక క్షిపణులను దారి మళ్లించి, నౌకలకు రక్షణ కల్పించడంలో ఏఓడీఎస్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ వ్యవస్థ నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకల రక్షణ సామర్థ్యాలను మరింత పెంచనుంది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించి, నిర్మించనున్న నౌకాదళ పరికరాలు భారత నౌకాదళ పోరాట సామర్థ్యాలను బలోపేతం చేయనున్నాయి. దేశీయ సాంకేతిక పరిజ్ఞానానికి ప్రోత్సాహం లభించడంతో పాటు రక్షణ రంగంలో స్వావలంబన లక్ష్యానికి ఇవి దోహదపడనున్నాయి.

వైమానిక దళానికి అధునాతన పరికరాలు

భారత వైమానిక దళం కోసం హెలికాప్టర్లు, వైమానిక రక్షణ వ్యవస్థలు, ఆయుధాలు, మొబైల్ ఎక్స్-బ్యాండ్ డాప్లర్ వాతావరణ రాడార్ల కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. హెలికాప్టర్లు వైమానిక రవాణా అవసరాలను తీర్చడంతో పాటు వివిధ కార్యాచరణల్లో ఉపయోగపడనున్నాయి. ఎక్స్-బ్యాండ్ డాప్లర్ వాతావరణ రాడార్లు సరిహద్దు, వ్యూహాత్మక ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని అందించనున్నాయి. దీనివల్ల వైమానిక కార్యకలాపాల ప్రణాళిక, నిర్వహణ మరింత సమర్థంగా సాగేందుకు అవకాశం ఉంటుంది.

దేశీయ పరిశ్రమలకు ప్రాధాన్యం

రక్షణ పరికరాల కొనుగోళ్లలో స్వదేశీ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం ఆమోదించిన కొనుగోళ్లలో సుమారు 82 శాతం విలువైన పరికరాలను భారతీయ పరిశ్రమల నుంచే సమకూర్చుకోనున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ నిర్ణయం దేశీయ రక్షణ తయారీ రంగానికి ఊతమివ్వడంతో పాటు, ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానంలో విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించే దిశగా దోహదపడనుంది. సైన్యం, నౌకాదళం, వైమానిక దళాల అవసరాలకు అనుగుణంగా ఆధునిక పరికరాలను సమకూర్చుకోవడం ద్వారా దేశ రక్షణ సామర్థ్యాలను మరింత పెంచాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

గ్రామాల్లో ఇంటింటికి దోమల మందు పిచికారి..

- దోమల బెడద నుండి రక్షించుకునేందుకు దోమతెరలు ఏర్పాటు చేసుకోవాలి.
- వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సూచనలు..



వెంకటాపురం. నూగూరు. అక్టోబర్ 27 (సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలోగల గ్రామాలలో మంగళవారం ఐ టి డి ఎ ఏ టూరు నాగారం పిఓ ఆదేశాల మేరకు మరియు జిల్లా ఉప వైద్య అధికారి ఏటూరి నాగారం ఐ టి డి ఎ ఉపవైద్యాధికారిసూచనలు గ్రామపంచాయతీ రామచంద్రపురం సబ్ సెంటర్ ఆలుబాక గ్రామపంచాయతీ సర్పంచ్ . సెక్రెటరీ ఆధ్వర్యంలో గ్రామం రామచంద్రపురంలో ఇంటింటి దోమల మందు పిచ్చి కారికార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పదం సుశీల సెక్రెటరీ రాంప్రసాద్ గ్రామస్తులకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు వైద్య సిబ్బంది హెచ్ ఈ ఓ . కోటిరెడ్డి హెల్త్ అసిస్టెంట్స్ భూపతి రావు. రాఘవులు ఏఎన్ఎం . ధనలక్ష్మి. ఆశా కార్యకర్తలు శ్రీదేవి. రజిని గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

ఘనంగా మంగపేటలో కొమరం భీమ్ 86వ వర్ధంతి..

కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి

నివాళులర్పించిన తుడుం దెబ్బ నాయకులు..



మంగపేట. ములుగు జిల్లా అక్టోబర్ 27 (సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో మంగళవారం తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనెం ప్రశాంత్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ 86వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ నాయకులు మాట్లాడుతూ – ఆదివాసి హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడు కొమరం భీమ్ అని కొనియాడారు. జల్ జంగిల్ జమీన్.(నీరు అడవి భూమి) అనే నినాదంతో పాటు మా పాలన – మా రాజ్యం అనే ఆశయంతో ఆదివాసీ ప్రజలను ఏకం చేసి వారి హక్కుల పరిరక్షణ కోసం ధైర్యంగా పోరాడిన మహా విప్లవ వీరుడు కొమరం భీమ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు.. కబ్బాక లక్ష్మణ్. కొమరం. లక్ష్మీపతి.పూనెం ప్రశాంత్.బాడిషా ఆదినారాయణ. అయ్యోరి యానయ్య. వాసం బాలకృష్ణ. బోదెబోయిన రవి వర్మ . తదితరులు పాల్గొన్నారు.

అటెండర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన తాడ్వాయి ఎంపీడీవో- తేజ



తాడ్వాయి. ములుగు జిల్లా. అక్టోబర్ 27- (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

– ములుగు జిల్లా తాడ్వాయి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న కాశి రాజు సాంబయ్య సోమవారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. ఆయన అంతక్రియలు మంగళవారం స్వగ్రామంలో జరగగా తాడ్వాయి ఎంపీడీవో తేజ. అధికారులు పాల్గొన్నారు. దహన సంస్కారాల కోసం రూ. 30 వేల రూపాయలు ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సబా ర్డినేట్ ల సంఘం జిల్లా అధ్యక్షులు రాజు నాయక్. సభ్యుల రాజేష్. రమేష్. హర్ష . తదితరులు పాల్గొన్నారు.